స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- కార్యకర్తలతో మంత్రి జనార్ధన్ రెడ్డి కాఫీ కబుర్లు
- యూనిట్ ఇన్‌చార్జిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

అమరావతి, ఆంధ్రప్రభ : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ యూనిట్ ఇన్‌చార్జీలతో కాఫీ కబుర్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యక్తిగతంగా యూనిట్ ఇన్‌చార్జిల సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల తీరు తెన్నూ ప్రజా స్పందన గురించి తెలుసుకున్నారు. యూనిట్ ఇన్‌చార్జిలు తమ దృష్టికి తెచ్చిన విషయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. లేవనెత్తిన కొన్ని విషయాలను అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. కాఫీ కబుర్లు కార్యక్రమంలో భాగంగా తొలి రోజు 9వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా జీవిత జిల్లాలను ఇన్‌చార్జిలు, కార్యకర్తలు హాజరయ్యారు.

గుణదల-నున్న ఆర్వోబీకి శంకుస్థాపన

- రూ.98.68 కోట్ల ప్రాజెక్టు
- 18 నెలల్లో పూర్తికి ప్లాన్
- ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రైల్వే ముందంజ
- ఎంపీ కేసినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా వెల్లడి

అమరావతి, ఆంధ్రప్రభ : రైల్వే శాఖ ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందంజలో ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సోమవారం దక్షిణ రైల్వే విజయవాడ జోన్ పరిధిలో గుణదల, విజయవాడ మధ్య లెవెల్ క్రాసింగ్ డేట్ 316 మధ్య నిర్మించనున్న ఆర్‌ఓబీకి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, రైల్వే గతి శక్తి యూనిట్ ముఖ్య ప్రాజెక్టు మేనేజర్ సైమన్ హాజరయ్యారు. అనంతరం రైల్వే అధికారులు గుణదల, విజయవాడ మధ్య ఏర్పాటు చేస్తున్న ఆర్‌వోబీ ప్రాముఖ్యతను సాంకేతికతను ప్రజలు, ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఎంపీ మాట్లాడుతూ గుణదల, విజయవాడ మధ్య ఎంతో కలంగా ఉన్న ఆర్‌ఓబి సమస్యను కూటమిప్రభుత్వం పరిష్కరించిం దన్నారు. ఈ కీలకమైన మౌలిక సదుపాయాన్ని ప్రాంత ప్రజలకు అందిస్తున్నందుకు ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం), రైల్వే శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టును ప్రాధాన్యతతో చేపట్టేలా కృషి చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపాదిత ఆర్‌ఓబీ నిర్మాణానికి సుమారు రూ. 98.68 కోట్లు వ్యయం అంచనా వేయగా, మొత్తం వ్యయాన్ని భారతీయ రైల్వే భరించటం విశేషం అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి అచ్చెన్న



ఇంద్రకీలాద్రి, ఆంధ్రప్రభ: రాష్ట్ర మంత్రి కె.అచ్చెన్నాయుడు సోమవారం ఉదయం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) రంగారావు, వైదిక కమిటీ సభ్యుడు శంకర్ శాండిల్య మంత్రికి అమ్మవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందచేశారు.

రెండో దశ నిరసనకు ఆర్టీసీ జేఏసీ సమాయత్తం

- సీఎం కార్యాలయానికి వినతిపత్రం

అమరావతి, ఆంధ్రప్రభ : ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగసంఘాల జేఏసీ రెండో దశ ఉద్యమానికి సన్నద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం, చీఫ్ సెక్రటరీ, రవాణా శాఖ మంత్రి, టీఆర్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయాలకు సోమవారం వినతిపత్రాలు సమర్పించినట్లు జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీలో ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను దశలవారీగా ప్రైవేటీకరించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పెండింగ్ డిమాండ్ల సాధన, సంస్థ పరిరక్షణ ఉద్యోగుల హక్కుల రక్షణ లక్ష్యంగా రెండవ దశ ఉద్యమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

సీఆర్డీఏ పరిధిలో మూడు కొత్త 108 అంబులెన్సులు

అమరావతి, ఆంధ్రప్రభ: రాజధాని ప్రాంతమైన సీఆర్డీఏ పరిధిలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా మూడు 108 అంబులెన్స్ సర్వీసుల ఏర్పాటుకుప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. వీటిని రాయపూడి, ఇనవోలు, ఉండవల్లి (ముఖ్యమంత్రి నివాస ప్రాంతం)లో సేవలందించేందుకు అనుమతులు జారీ చేసింది.

పొగాకు రైతులకు అండగా ఉంటాం

- రైతుల ప్రయోజనాలను కాపాడమే కూటమి లక్ష్యం
- కిలో పొగాకు రూ.200 తగ్గకుండా కొనుగోలు చేయాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష

అమరావతి, ఆంధ్రప్రభ : పొగాకు రైతుల ప్రయో జనాలను కాపాడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. కిలో పొగాకును కనీసం రూ.200కు తగ్గ కుండా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు కల్పిం చాలని కొనుగోలు దారులను కోరారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సోమవారం సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేలం నిర్వహణ, ధరల పరిస్థితి, కొనుగోళ్ల తీరుపై అడిగి తెలుసు కున్నారు. అనంతరం మాట్లా డుతూ... పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, కొనుగోలు సంస్థల ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించి గిట్టుబాటు ధర కల్పించే చర్యలు చేపట్టారని తెలిపారు. 29 పొగాకు కొనుగోలు కంపెనీలు ఉన్నప్పటికీ, వేలంలో కేవలం 9 నుంచి 10 కంపెనీలు మాత్రమే పాల్గొంటున్నాయన్నారు. అన్ని కంపెనీలు తప్పని సరిగా వేలాల్లో పాల్గొ నేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేలం కేంద్రాల్లో బిడ్లు లేకుండా ఉండే పరిస్థితి తలెత్త కుండా పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం రైతుల తరఫున కొనుగోలు సంస్థలతో చర్చించి గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పొగాకు కొనుగోలు సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రాజధానిపై వైసీపీది ద్వంద్వ వైఖరి

వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలే ఆ పార్టీ నేతలను అమరావతిలో ప్రజలు తిరస్కరించే పరిస్థితికి దారితీశాయని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ఎన్నికలకు ముందు అమరావతిలో ఇల్లు కట్టుకున్నానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో ప్రజలను అయోమయంలోకి నెట్టారని ఆరోపించారు.

భూగర్భంలో ఏముంది?

- రహస్యాలను ఛేదిస్తున్న జియోఫిజిక్స్
- తవ్వకాలు లేకుండానే ఖనిజాలు, చమురు, భూగర్భ జలాల గుర్తింపు
- అభివృద్ధి ప్రాజెక్టులు, విపత్తుల నివారణలోనూ కీలక పాత్ర

శ్రీసత్య సాయి, ఆంధ్రప్రభ బ్యూరో: భూమి అడుగున ఏముంది? ఎక్కడ ఖనిజ సంపద ఉంది? ఎక్కడ చమురు, సహజవాయువు నిల్వలు ఉన్నాయి.. ఏ ప్రాంతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా లభిస్తాయి. భూకంపాలకు కారణాలు ఏమిటి. వంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలను అందించే ఆధునిక శాస్త్రమే జియోఫిజిక్స్ (భూభౌతిక శాస్త్రం). భౌతిక శాస్త్రసూత్రాలను ఉపయోగించి భూమి అంతర్గత నిర్మాణాన్ని అధ్యయనం చేసే ఈ శాస్త్రం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సహజ వనరుల అన్వేషణ నుంచి భూకంపాల అధ్యయనం వరకు, భారీ నిర్మాణాల ప్రణాళిక నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు అనేక రంగాల్లో జియోఫిజిక్స్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఐదు రోజులుగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇరువురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక అధ్యయన బృందం శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం కొక్కంటి పరిసర ప్రాంతంలో అధ్యయనం చేస్తోంది. ఈ ప్రాంతంలో దశాబ్దం క్రితం ముఖ్యంగా కొక్కంటి ప్రాంతంలో భూమి కంపించి, విచిత్రమైన శబ్దాలు వచ్చేవి. దాంతో ఆ పరిసర గ్రామాల ప్రజలు భయాందోళ నలకు గురయ్యారు.

ఈ నేపథ్యంలో ఈ జియో ఫిజిక్స్ అధ్యాయనం ఐదు రోజులుగా చేపట్టినట్టు తెలుస్తోంది. ఇంతకు ముందు నాలుగు నెలల క్రితం ప్రత్యేకంగా హెలికాప్టర్ ద్వారా కూడా కదిరి ప్రాంతంలో పలు నిక్షే పాలపై జాతీయ సర్వే సంస్థ సర్వే చేసింది. సాంప్ర దాయ పద్ధతుల్లో భూమిలో ఏముందో తెలుసు కోవా లంటే తవ్వకాలు చేపట్టాల్సి వచ్చేది. అయితే.. ఆధునిక జియోఫిజికల్ సాంకేతికతతో భూమిని తవ్వకుండానే భూగర్భంలో ఉన్న ఖనిజాలు, చమురు, సహజవాయువు, భూగర్భ జలాలు, శిలల నిర్మాణం వంటి వివరాలను గుర్తించడం సాధ్యమవుతోంది. దీంతో అన్వేషణ వ్యయం తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతోందని పరిశోధకులు అంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సంజీవని

- ఆగస్టుకల్లా అమలు చేసేలా చర్యలు
- వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి, ఆంధ్రప్రభ : గతేడాది జులైలో కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమై, ప్రస్తుతం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న సంజీవని పథకాన్ని ఆగస్టులోపు రాష్ట్రమంతటా విస్తరిస్తామని వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో వ్యాధుల నివారణ, నియంత్రణ దిశగా గేమ్ ఛేంజర్ కానున్న ఈ పథకంపై ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంరక్షణ మండలి సమావేశంలో మంత్రి వివరించారు. సమావేశానికి హాజరైన రాష్ట్రాల ఆరోగ్య శాఖా మంత్రులు ఈ పథకంపై ఆసక్తిగా మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ''వ్యాధులు సోకిన అనంతరం చికిత్సను అందించే సాంప్రదాయ విధానం నుంచి వ్యాధుల నివారణ దిశగా అడుగులు వేయడమే సంజీవని ప్రధాన లక్ష్యం.. ఇది ప్రజారోగ్య విధానంలో ఓ విప్లవాత్మక మార్పు. డిజిటల్ వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చి వైద్య సేవల్ని అందించడంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య నెలకొన్న అంతరాన్ని తొలగించడానికి సంజీవని దోహదపడుతుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు సంజీవని పథకాన్ని రూపొందించాం..'' అని ఈ సందర్భంగా మంత్రి స త్యకుమార్ ప్రస్తావించారు. డిజిటల్ వైద్య సేవలు, ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్) విని యోగంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 11 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్ని రూపొందించి ఏపీ అగ్ర స్థానంలో ఉందని, వీటిలో 60శాతం రెండేళ్లలోనే రూపొందించామని వివరిం చారు.. టెలీ వైద్య సేవలు, ఎన్సీడీ, స్క్రీనింగ్, ఎయిడ్స్ నియంత్రణ, ఎనీమియా నివారణ, ఆసుపత్రుల్లో ప్రసవాలు, క్షయ వ్యాధి నోటిఫికేషన్, ప్రసవ కాలంలో మాతృ మరణాల నివారణ అంశాల్లో రాష్ట్రం ముందంజలో ఉన్నట్లు వివరించారు.

నేడు మోస్తరు వర్షాలు

అమరావతి, ఆంధ్రప్రభ : ఉపరితల ఆవర్తనం దృష్ట్యా రాష్ట్రంలో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో చెదురుమదురుగా, పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకాశం ఉందన్నారు.

13 జిల్లా కోర్టు సముదాయాల్లో అత్యాధునిక అంబులెన్సులు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని 13 జిల్లా కోర్టు సముదా యాలలో అత్యాధునిక వైద్య సదుపాయాలు గల 13 ఏఎల్ఎస్ అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు చేసిన ప్రతిపాదనల ఆధారంగా వైద్య ఆరోగ్య శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ఏర్పాటు బాధ్యతను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవట్రస్టు సీఈఓకు అప్పగించారు.

జీడీసీసీ మాజీ చైర్మన్‌కు.. సుప్రీంలో చుక్కెదురు

- బెయిల్ నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం
- రూ.22.25 కోట్ల సహకార బ్యాంకు నిధుల దుర్వినియోగం
- నిందితుడిగా లాలుపురం రాము

ఉమ్మడి గుంటూరు, ఆంధ్రప్రభ బ్యూరో: రూ.22.25 కోట్ల సహకార బ్యాంకు నిధుల దుర్వినియోగం కేసులో నిందితుడిగా ఉన్న జీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ లాలుపురం రాముకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇదే కేసులో ఏపీ హైకోర్టు కూడా ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించగా, ఆ తీర్పును సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ అక్కడ కూడా ఉపశమనం లభించలేదు. నల్లపాడు పోలీసు పరిధిలో నమోదైన ఈ కేసు సహకార బ్యాంకులో భారీ స్థాయిలో జరిగిన ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం, నేరపూరిత కుట్రకు సంబంధించినది. 2025 డిసెంబరు 8న కేసు నమోదు కాగా, మాజీ బ్రాంచి మేనేజర్, మాజీ ప్రధాన కార్యనిర్వహణ అధికారి, అప్రైజర్, మాజీ చైర్‌పర్సన్, మాజీ వైర్మన్‌తో పాటు పలువురు వృత్తి నిపుణులైన డైరెక్టర్లు కలిపి మొత్తం 11 మందిని నిందితులుగా చేర్చారు. నిందితులపై నేరపూరిత కుట్ర, మోసం, బ్యాంకు నిధులను దుర్వినియోగం చేయడం, ఉమ్మడి ఉద్దేశంతో నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు నమోదు అయ్యాయి. పోలీసుల దర్యాప్తు ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య కాలంలో బ్యాంకు నిబంధనలను ఉల్లంఘిస్తూ రుణాలు మంజూరు చేయడం, బినామీ పేర్లతో రుణాలు చూపించడం, నిల్వలు లేకపోయినా మిర్చి నిల్వలు ఉన్నట్లు చూపించి రుణాలు ఇవ్వడం, నకిలీ స్వయం సహాయక సంఘాల పేర్లతో రుణాలు మంజూరు చేయడం, వ్యక్తిగత రుణాలు, దీర్ఘకాలిక రుణాల్లో అక్రమాలకు పాల్ప డడం ద్వారా బ్యాంకుకు మొత్తం రూ.22,25,54,309 నష్టం వాటిల్లినట్లు ఆరోపణలున్నాయి. విచారణలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు 2025 జనవరి 4 నుంచి జూన్ 27 వరకు సమగ్ర విచారణ నిర్వహించారు. అనంతరం సమర్పించిన నివేదికఆధారంగా సహకార శాఖ విభాగాధికారి ఫిర్యాదుతో నల్ల పాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఓబీసీల వాటా తేల్చకపోతే మరో జెన్‌జీ ఉద్యమం

- ఢిల్లీలో సింహగర్జన, పార్లమెంటు ముట్టడికి సన్నద్ధం
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్‌రావు

అమరావతి,ఆంధ్రప్రభ ప్రతినిధి : జన గణనలో సమగ్ర కుల గణన చేసి, అన్నింటా ఓబీసీల వాటా తేల్చకుంటే జెన్‌జీ ఉద్యమ తరహాలో లక్షలాది మందితో ఢిల్లీలో ఓబీసీ సింహగర్జన సభ నిర్వహించి, ఆపై పార్లమెంటు ముట్టడిస్తామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మహారాష్ట్ర చంద్రపూర్‌లో జరిగిన ఓబీసీ మహా ర్యాలీ, భారీ బహిరంగ సభలో పాల్గొని వచ్చిన ఆయన మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. జనగణన ఫార్మేట్‌లో ఓబీసీ కాలం పెట్టనప్పుడే కేంద్రాన్ని నిలదీ శామన్నారు. జన గణనలో ఓబీసీల కుల గణన చేపడతామని చెప్పి కూడా దేశంలోని 70కోట్ల మంది ఓబీసీలను నమ్మించి మాట తప్పడం కేంద్ర ప్రభు త్వానికి తగదన్నారు. ఓబీసీ సమగ్ర కుల గణన జరిపి, జనాభా దామాషాలో రిజర్వేషన్లు కేటాయించే వరకు ఓబీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధృ తం చేస్తామన్నారు. ఓబీసీల కుల గణనను వెంటనే చేపట్టండి.. లేదంటే కేంద్రపాలకులు గద్దె దిగిపోవాలని చంద్రపూర్ మహా ర్యాలీలో ఢిల్లీ ప్రతిధ్వనించేలా ఓబీసీ నేతలు ఘనం గా నినదించారన్నారు. ఓబీసీ రిజర్వే షన్లను ఏబీసీడీలుగా వర్గీకరించి, వారి వారి జనాభా దామాషాలలో కేటాయింపులు జరపాలన్నారు. డిసెంబర్‌లో ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో లక్షలాది మందితో ఓబీసీ సింహగర్జన సభ నిర్వ హించాలని జాతీయ నాయ కత్వం నిర్ణయించిందన్నారు. ఓబీసీల డిమాండ్ల సాధన కోసం రైతు ఉద్యమం తరహాలో ఢిల్లీలోని ఎర్రకోటను ముట్ట డించాలని మరో తీర్మానం ఆమోదించిందన్నారు. దేశంలోని అడవుల్లో ఉండే మన్య మృగాల లెక్కలు తీసే కేంద్రం, దేశ జనాభాలో సగభాగంగా ఉన్న ఓబీసీల లెక్కలు తేల్చక పోవడం అవమానకరమన్నారు. ఇకపై రాజ్యాంగబద్ధంగా అన్ని రంగాలలో ఓబీసీల వాటా తేల్చి అమలు జరపక పో తే,మరో ఉద్యమం చేపడతామని శంకరరావు హెచ్చరించారు.

గొడ్డలి పార్టీ ఏం చేసిందని క్రెడిట్ చోరీ చేయాలి?

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

అమరావతి, ఆంధ్రప్రభ : వెలిగొండ ప్రాజెక్టును తానే పూర్తి చేశామని, చంద్ర బాబు ఆ క్రెడిట్‌ను దొంగిలిస్తున్నట్లు గొడ్డలి పార్టీ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ మండిపడ్డారు. తనకు రాజకీయ మనుగడ లేకుండా పోతుందనే భయంతోనే వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. 'జగన్ రెడ్డికి ఉన్న శవ రాజకీయాల క్రెడిట్‌ను చోరీ చేసేంత స్థాయి టీడీపీకి లేదు. తండ్రి శవంతో రాజకీయం చేయడం, కోడికత్తి డ్రామాలు ఆడటం, సొంత బాబాయ్‌ను చంపేసి అధికారంలోకి రావడం మాత్రమే జగన్ రెడ్డి అసలైన క్రెడిట్. ఆయన క్రెడిట్ ఏంటో తెలుగు ప్రజలకు పూర్తిగా తెలుసు.. ఉమ్మడి ప్రకాశం, నెల్లూ రు, కడప జిల్లాల రైతులకు, ప్రజలకు ఒక వరప్రదాయిని. 4.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 18 లక్షల మందికి తాగునీరు అందించే ఈ మహా ప్రాజెక్టుకు 1996 లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఒక్క 2014-19లో రూ. 1,500 కోట్లు వెలిగొండ ప్రాజెక్టుకు ఖర్చుచేశారు. నాడు రెండు టన్నెళ్లలో టన్నెల్ బోరింగ్ మెషిన్ల ద్వారా పూర్తిస్థాయిలో పనులు జరిపించారు'' అని గుర్తు చేశారు.

షాంఘైలో తెలుగు సాహితీ సదస్సు

- అక్టోబర్ 24, 25న కార్యక్రమాలు
- రాష్ట్ర హిందీ భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

విశాఖపట్నం, ఆంధ్ర ప్రభ: చెనాలోని షాంఘై నగరంలో అక్టోబర్ 24, 25 తేదీల్లో పదో ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర హిందీ భాషా సంఘం అధ్య క్షుడు, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. సోమ వారం ఆంధ్ర విశ్వ విద్యాలయం హిందీ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, షాంఘై తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషా, సాహిత్యాభిమానులు సదస్సులో పాల్గొనను న్నారని చెప్పారు. హాంగ్‌కాంగ్ తెలుగు సమాఖ్యతో పాటు చైనాలోని ఇతర తెలుగు సంస్థలు, శ్రీ సాంస్కృతిక కళా సారథి (సింగపూర్), వంశీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ (హైదరాబాద్) సహకారంతో, లోక్ నాయక్ ఫౌండేషన్ (విశాఖపట్నం) సౌజన్యం తో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. భారత్‌తో పాటు పలు దేశాలకు చెందిన సినీ, రాజకీయ, సాహిత్య, కళారంగ ప్రముఖులు సదస్సుకు హాజరు కాను న్నారని, వారి వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. 2007లో హైదరాబా ద్‌లో ప్రారంభమైన ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు ప్రతి రెండేళ్లకోసారి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు ఏబీఎన్ నరసింహారావు పాల్గొన్నారు.

MANAPPURAM FINANCE LTD.
CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 16.07.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేడిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

అనంతపురం, అనంతపురం క్లాక్‌టవర్, 0106520730019915, 9922, అనంతపురం (సుభాష్ రోడ్డు), 0101580700893456, 3503, 0101580730031270, బళ్ళారి రోడ్డు అనంతపురం, 0120200700068083, 8182, 8225, 0120200730022101, ధర్మవరం, 0114080700070392, గుత్తి, 0117400730018473, గుంతకల్, 0127280700069474, హిందుపురం, 0111840700088878, 0111840730023683, 3722, కదిరి, 0120000730010954, కల్యాణదుర్గం, 0119470700076611, 8672, కల్యాణ్‌దుర్గ్ రోడ్డు, అనంతపురం, 0130940700075707, 9976, 0130940730021776, 1862, 2445, పాత బస్టాండు, దర్మవరం, 0127040700062643, ఓల్డ్ టౌన్, అనంతపురం, 0132760730010808, పెనుకొండ, 0123550700046958, 7024, 0123550730015202, పుట్టపర్తి, ఎపి, 0127000730030294, 0715, ఆర్.కె.నగర్, అనంతపురం, 0114800730032825, 3064, 3403, 3487, ఆర్.ఎస్.రోడ్డు, గుంతకల్, 0104350730024681, 4949, 5037, రైల్వే స్టేషన్ రోడ్డు, హిందుపురం, 0126950700041422, రామ్‌నగర్, అనంతపురం, 0121590700053148, 5835, 0121590730021635, 1867, రాయచోటి, కదిరి, 0129910700055395, 5481, 0129910730013104, 3105, 3413, రాయదుర్గం, 0119080730026430, ఆర్‌టిసి బస్టాండు, గుంతకల్లు, 0129030730013242, 3243, ఎస్.ఎల్.వి. థియేటర్ రోడ్డు, గుంతకల్, 0127830730017043, తాడిపత్రి, 0116690730033106, 3239, 3339, 0648, వాల్మీకి సర్కిల్, కల్యాణదుర్గం, 0127820700072753, 0127820730014514, 4623, వేణుగోపాల్ నగర్, 0115950700078297, 1402, 0115950730038843, కర్నూలు, ఆదోని జిమ్, కర్నూలు, 0126390700032520, 0126390730020104, 7538, ఆదోని